కర్నూలు | నంద్యాల వార్త

15 మార్చి , 2025 శనివారం పేజీలు 4

బనగానపల్లెలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సహకరించండి

- వ్యాపారస్తులు తమ దుకాణాల వద్ద భారీ వాహనాలు నిలపకండి : పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్

బనగానపల్లెరూరల్, మార్చి14, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వ్యాపారస్థులు, ప్రజలు, వాహనదారులు సహకరించాలని బనగానపల్లె పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ దుగ్గిరెడ్డిలు అన్నారు. శుక్రవారం డోన్ డీఎస్పీ పి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలోని వ్యాపార, దుకాణదారులతో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ దుగ్గిరెడ్డిలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా దుకాణదారులు పగలుపూట సరుకులను వాహనాల నుండి దించుకోవడం, తరలించడం చేయరాదని, వాటిని రాత్రి సమయంలో 9గంటల నుండి మరుసటి రోజు ఉదయం 8గంటల లోపల వాహనాల నుండి తమ తమ సరుకులను దుకాణాల్లోకి చేర్చుకోవాలని వారు సూచించారు. దీంతో ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుందన్నారు. దీనికి ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. ముఖ్యంగా ఆస్థానం రోడ్డు, జీఎం టాకీస్ కూడలి, రూరల్ సీఐ సర్కిల్ ఆఫీస్ మీదుగా పాతబస్టాండ్ తదితర ప్రాంతాల్లో చాలా వరకు రద్దీగా ఉంటుందని ఆయా ప్రాంతాల్లో భారీ వాహనాలను నిలపరాదని దుకాణదారులకు సీఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

నెరవాటిమల్టీస్పెషాలిటీ .. ఆసుపత్రి ప్రారంభం

నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి

నంద్యాల పట్టణం పద్మావతినగర్‌లో నూతనంగా నిర్మించిన నెరవాటిమల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి, మాజీ ఎంపి పోచాబ్రహ్మానందరెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు నెరవాటి కుటుంబసభ్యులకు ప్రత్యేకంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త నెరవాటిసత్యనారాయణ, డా.నెరవాటివినోద్‌కుమార్, డా.నెరవాటిఅరుణకుమారి, డా.సుమన్, డా.ఫాతిమాలకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రినందు అందుబాటులో ఉన్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకుని వైద్యరంగంలో మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, పోచాబ్రహ్మానందరెడ్డిలు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజలకు పద్మావతినగర్‌లో నూతనంగా 100 పడకల ఆసుపత్రి సామర్థ్యం ఉన్న ఆసుపత్రిని ఏర్పాటుచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈఎన్‌టి, ఇన్‌పెర్టిలిటి, గైనిక్, ఆర్థో, తదితర ప్రత్యేక వైద్యసేవలు అందుతాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెట్రోనగరాలకు వెళ్లవలసిన అవసరం లేకుండ నంద్యాలలో వైద్యసేవలను అందుబాటులోనికి తీసుకురావడం అభినందనీయమని వారు కొనియాడారు.

ఒంటి పూట.. బడి గంట మోగెనంట..!

- విద్యా క్యాలండర్ ప్రకారం నేటి నుంచే 'సింగిల్ సెక్షన్'..
- నేటి నుంచి అన్ని యాజమాన్య పాఠశాలల్లో ప్రారంభం..
- కచ్చితంగా సమయపాలన పాటించి తీరాల్సిందే..

కోసిగి, ప్రభాతవార్త :

ఒంటిపూట బడులకు వేళయింది..

విద్యా సంవత్సరం క్యాలండర్ ప్రకారం రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో రేపటి నుండి అంటే ఆదివారం నుంచే ఒంటిపూట బడులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.. అయితే ఆ రోజు ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఈ నెల 15వ తేది శనివారం నుండి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి.. ఏప్రిల్ 23వ తేది వరకు పాఠశాలలు కొనసాగనున్నాయి.. అదే నెల 24 నుంచి వేసవి సెలవులు ఇవ్వనున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారి సామేల్ పాల్ ప్రకటన జారీ చేసారు. ఇందులో భాగంగా ఒంటిపూట బడులు సమయంలో పలు విధి విధానాలను పక్కాగా పాటించాల్సిందేనని పేర్కొన్నారు. జిల్లాల్లో అన్ని యాజమాన్యల పరిధిలో 3,850 పాఠశాలలుండగా అందులో సుమారు 4.30 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో పదో తరగతి పరీక్షలకు 53,162 మంది హాజరు కానున్నారు..

సమయపాలన తప్పని సరి: ఒంటిపూట బడులను అన్ని యాజమాన్యాల పాఠశాలలు పాటించి తీరాల్సిందేనని ప్రభుత్వం పేర్కొంది. అయితే సమయపాలనను మాత్రం తప్పనిసరి చేసింది. ఇందులో భాగంగా ఉదయం 7:45 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పాఠశాలలు విధిగా పనిచేయాల్సి ఉంటుంది. ఉదయం 7:50 నుంచి 8 గంటల వరకు ప్రార్థన సమయం, 8 నుంచి 12:30 గంటల వరకు తరగతులను నిర్వహించను న్నారు. మధ్యలో ఇంటర్వేల్ కోసం 10 నిమిషాలు బ్రేక్ ఇవ్వనున్నారు. ఈ సమయంలో పిల్లలకు రాగిజావ ఇవ్వనున్నారు.. అంతేకాక ఈ వ్యవధిలో ఆరు పిరియడ్లు జరపాలి. హెచ్ఎం పర్యవేక్షణలో ప్రభుత్వం నిర్దేశించిన టైం టేబుల్‌ను ఉపాధ్యాయులు పక్కాగా నిర్వహించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. అలాగే పదో తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలలు మాత్రం మధ్యాహ్నం 1.15 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పాఠశాలలు పనిచేసే విధంగా ప్రణాళిక రూపొందించారు..

పాఠశాల సమయంలోనే డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం: ఒంటిపూట బడుల సమయంలో మధ్యాహ్న భోజనంపై అనేక మందికి అపోహాలు ఉన్నాయి.. వాటిని పటాపంచలు చేస్తూ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు..డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం పేరిట పాఠశాలల్లో విద్యార్థులకు మారిన నూతన మెనూ ప్రకారం అత్యద్భుతమైన, రుచికరమైన..

● వివరాలు 2లో

ఒంటిపూట వేళ సూచన హేళా:

- మండే వేసవి, ఎండల దృష్ట్యా పాఠశాలల్లో మంచినీటిని పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుకోవాలి..
- విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా స్కూళ్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలి..
- ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థుల తరగతులను చెట్ల కింద, ఆరుబయట నిర్వహించకూడదు..
- మధ్యాహ్న భోజన సమయంలో దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పిల్లలకు మజ్జిగ పంపిణి చేయాలి..
- ఏప్రిల్ రెండో శనివారం పాఠశాలలు పనిచేయాల్సి ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

లంబాడీ మహిళల మధ్య ఎంపి డా.బైరెడ్డి శబరి హోళీ వేడుకలు

నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి

వసంతానికి స్వాగతం పలుకుతూ వచ్చిన ఈ రంగుల పండుగ హోళీ వేడుకలను నంద్యాల ఎంపి డా.బైరెడ్డిశబరి లంబాడీల మధ్య ఆనందంగా జరుపుకొన్నారు. శుక్రవారం పాణ్యం నియోజవకర్గం కల్లూరు మండలం బైరాపురం తాండ, గడివేముల మండలం ఎల్‌కె.తాండ, పైబోగుల, నంద్యాల మండలం అబాండంతాండ మహిళలకు ఎంపి డా.బైరెడ్డిశబరి హోళీని పురస్కరించుకుని చీరెలు పంపిణీ చేసి లంబాడీ మహిళల మధ్య ఆనోందోత్సాహాలమధ్య రంగుల పండుగ జరుపుకొన్నారను. ఈ రంగుల పండుగ మీజీవితాల్లో, కుటుంబాలల్లో సంతోషాన్ని నింపాలని కోరుకుంటూ అందరికీ హోళీ శుభాకాంక్షలు తెలిపారు. కొందరు లంబాడీ మహిళలు ఎంపి డా.బైరెడ్డి శబరికి ఫోన్ ద్వారా సమస్యలు తెలియజేయగా, మరికొందరు వీడియోకాల్ ద్వారా ఎంపి శబరికి హోళీ శుభాకాంక్షలు తెలియజేసి ఆనందంగా ముచ్చటించారు. నంద్యాల పార్లమెంటు పరిధిలోని అన్ని తాండాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపి డా.బైరెడ్డిశబరి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా ఎంపి నంద్యాల కార్యాలయ ఇంచార్జి నరహరి విశ్వనాథరెడ్డి, టిడిపి నాయకురాలు శిల్పాజ్యోతి, స్వమినాయక్, రమేష్‌నాయక్‌లు ఎంపి బైరెడ్డి చీరెలు పంపించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీబాయి, బాలమ్మ, శంకరమ్మ, మంత్రిబాయ్, తదితర మహిళలు పాల్గొన్నారు. అబాండంతాండలో వారు ఎంపి తరపున లంబాడీలకు చీరెలు పంపిణీ చేశారు.

6 నెలల్లో ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులో తెచ్చందుకు చర్యలు

- మంత్రి టీజీ భరత్

కర్నూలు హాస్పిటల్, మార్చి 14, ప్రభాతవార్తః

ఆరు నెలల్లో ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. శుక్రవారం పత్తికొండ మండలం దూదేకొండ రెవిన్యూ గ్రామంలో కోతిరాళ్ళ పంచాయితీ వద్ద రూ.11 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ టామోట ప్రాసెసింగ్ యూనిట్‌కు మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుతో కలిసి భూమిపూజ నిర్వహించి శిలాఫలకం అవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ టొమోటో ప్రాసెసింగ్‌యూనిట్ ఏర్పాటు కర్నూలు ఎంపీ, పత్తికొండ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లి కోరగా అందుకు సంబంధించిన పనులు చేయాలని ముఖ్యమంత్రి అదేశించడం జరిగిందన్నారు. ఆమేరకు ఈ టొమోటో ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈప్రాజెక్టు ఏర్పాటు కొరకు నిధులు పుష్కలంగా ఉన్నాయని ఈప్రాజెక్టు ఏర్పాటు ఆరునెలల్లో పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏపీ ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటి సిఈఓ కాంట్రాక్టర్‌లను అదేశించారు. యూనిట్ స్థాపన త్వరగా పూర్తి అయితే ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ పెన్షన్ల పంపిణి నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పత్తికొండకు వచ్చిన సందర్భంగా మన ప్రాంతానికి టామోటా ప్రాసెసింగ్ ఏర్పాటు చేయాలని కోరామని, ఆ మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ.11 కోట్లతో టామోటా ప్రాసెసిస్‌యూనిట్‌కు శంఖుస్థాపన జరిగిందన్నారు. ఇదేవిధంగా ఓర్వకల్లు మండలంలో కూడ ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ కూడ ఏర్పాటు చేయాలని మంత్రి, జిల్లా కలెక్టర్‌ను ఎంపీ కోరారు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ టామోటో పండించే రైతులను అదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వంఓ ఈ టొమోటా ఇంటిగ్రెటెడ్ ప్రాజెక్టును రూ.11 కోట్లతో తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో టమోట పంట లక్ష 20 ఎకరాల్లో పంట సాగుచేస్తే 7,900 హెక్టార్ల పంట మన జిల్లాలో సాగు అవుతుందని అందులో కూడ 30 నుండి 40 శాతం పంటసాగు పత్తికొండలో అవుతుందన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబు బాబు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో రైతులు ఎక్కువగా టామోటా పంటను సాగుచేస్తున్నారు. ఒక్కొక్కసారి టమోటాకు గిట్టుబాటు ధర లేకుండా రేటు పూర్తిగా పడిపోవడం చేత రైతు చాల నష్టపోతున్నారు. ఇది దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి పత్తికొండ నియోజకవర్గంలో దూదేయకొండ రెవిన్యూగ్రామ పరిధిలో రూ.11 కోట్లతో ఈప్రాజెక్టు నిర్మించుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, తుగ్గలి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైసీపీ నాయకులపై దాడులు

- వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు, మార్చి 14, ప్రభాతవార్తః రెడ్‌బుక్‌రాజ్యాంగం పేరుతో వైఎస్సార్‌సీపీ నాయకులపై టిడిపి గుండాలు దాడులకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 12న కోయిలకుంట్ల మండలం కంపమల్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు లోకేశ్వర్‌రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులపై టిడిపి గుండాలు దాడిచేసిన ఘటనపై కర్నూలు రేంజ్ డిఐజీ కోయ ప్రవీణ్‌కు వివరించారు. జరిగి ఘటనపై దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిందని రెచ్చిపోయి దాడులకు దిగడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం వుందని ఫ్యాక్షన్ చేస్తున్నారు మళ్లీ రివర్స్ అయితే మీ పరిస్థితి ఏంటో ఒకసారి ఆలోచించుకోండని హెచ్చరించారు. స్వాతంత్ర్యాన్ని మరియు భారత రాజ్యాంగాన్ని ఈ కూటమి ప్రభుత్వం పక్కనపెట్టి రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ఇవాళ వైసీపీ నాయకులపై దాడులు చేస్తున్నా పోలీసులు మాత్రం ఏమితెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అందరూ..శంకర్‌దాదాలే..!

- గూళ్యంలో ఆర్ఎంపీ వైద్యుల దోపిడీ
- విచ్చలవిడిగా అనుమతి లేని ఆర్ఎంపీ క్లీనిక్‌లు, మెడికల్ షాపులు
- ప్రజలతో వేలకువేలు ఫీజులు వసూళ్లు
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీ వైద్యులు
- పట్టించుకోని అధికారులు

అరకొర వైద్యంతో ఆర్ఎంపీలు ప్రజలకు వచ్చిరాని వైద్యసేవలు అందించి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. మండలంలో శంకర్‌దాదాల హవా నడుస్తోంది... గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యసేవలు అందుబాటులో లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు అత్యవసర వైద్య చికిత్స కోసం ఆర్ఎంపీ వైద్యాధికారుల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ఆర్ఎంపీ వైద్యులు అమాయక ప్రజలతో వేలాది రూపాయలు ఫీజులు వసూళ్లు చేసి నిలువు దోపిడీ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే....

హాలహర్వి, మార్చి14, ప్రభాతవార్త; హాలహర్వి మండలంలోని గూళ్యం గ్రామంలో దాదాపు 10 వేల జనాభా ఉంది. గూళ్యం గ్రామం కర్ణాటక సరిహద్దులో ఉండడంతో వైద్యాధికారులు ఆ గ్రామంవైపు కన్నెత్తి కూడా చూడరు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఉన్నప్పటికీ సచివాలయ ఎన్ఎంపీలు, ఎంఎల్‌హెచ్‌పీలు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో గత్యంతరం లేక ప్రజలు ఆర్ఎంపీ వైద్యుల వద్దకు పరుగులు తీస్తున్నారు. అక్కడ ఆర్ఎంపీ వైద్యులు ఏమీ తెలియని అమాయక ప్రజలకు తమకు తెలిసిన వైద్యం చేసి వేలాది రూపాయలు ఫీజు వసూలు చేసి నిలువు దోపిడీ చేస్తున్నారు. గూళ్యంలో వీధికో ఆర్ఎంపీ క్లీనిక్ వైద్యశాలలు ఉన్నాయి. ఆర్ఎంపీ వైద్యులు ఉండాలంటే ఆ వ్యక్తి కనీసం డిగ్రీ పూర్తి చేసి, గుర్తింపు ఉన్న ఎంబీబీఎస్ వైద్యుల వద్ద శిక్షణ తీసుకోవాలి. శిక్షణ అయిన తర్వాత జిల్లా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ దగ్గర ధ్రువీకరణ పత్రం తీసుకుని క్లీనిక్ పెట్టుకోవాలి. అయితే గూళ్యం గ్రామంలో మాత్రం అందుకు విరుద్ధంగా ఆర్ఎంపీ వైద్యులు ఉన్నారు. కనీసం పదో తరగతి కూడా పాస్ కాకుండా ఎవరో సీనియర్ ఆర్ఎంపీ వైద్యుల వద్దకు కొన్ని రోజులపాటు శిక్షణ తీసుకుని ఇష్టానుసారంగా ఆర్ఎంపీ క్లీనిక్‌లు ఏర్పాటు చేసుకుని అరకొర వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గూళ్యంలో కొంతమంది ఆర్ఎంపీ వైద్యులు ప్రభుత్వ అనుమతి లేకుండా ల్యాబ్ టెక్నీషియన్ కేంద్రాలను ఏర్పాటు చేసి రక్త పరీక్షలు చేసి వేలాది రూపాయలు ఫీజు వసూళ్లు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. అంతేగాకుండా ఆర్ఎంపీ వైద్యులు అనుమతి లేకుండా మెడికల్ షాపులు పెట్టుకుని అధిక ధరలకు మందులు విక్రయిస్తున్నారు. అంతేగాకుండా ఆర్ఎంపీలు రోగులకు షాపుంల్స్ మందులు కూడా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అంతేగాకుండా కొంతమంది ఆర్ఎంపీ వైద్యులు రోగులకు ఎక్కువ డోస్ మందులు, ఇంజెక్షన్‌లు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గతంలో హాలహర్విలో ఓ ఆర్ఎంపీ వైద్యుడు ఇద్దరు చిన్నారులకు అధికంగా మందులు, ఇంజెక్షన్ ఇవ్వడంతో ఆ చిన్నారులు మృతిచెందారు. మండలంలోని ఆర్ఎంపీ వైద్యులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా సంబంధిత జిల్లా వైద్యాధికారులు, మండల వైద్యాధికారులు కానీ పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇలా మండలంలోని గూళ్యం గ్రామమే గాక చాలా గ్రామాల్లో ఆర్ఎంపీల హవా నడుస్తోంది. వారి అరకొర వైద్యంతో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతి లేని ఆర్ఎంపీ వైద్యులపై చర్యలు తీసుకోవాలని, అలాగే అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మెడికల్ షాపులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్ఎంపీ వైద్యులపై చర్యలు తీసుకోవాలి- యల్లప్ప, గూళ్యం గ్రామం (ఫోటో నం. 01సీ) గూళ్యం గ్రామంలో ఆర్ఎంపీ వైద్యుల హవా ఎక్కువయ్యింది. వీధికో ఆర్ఎంపీ క్లీనిక్‌లు ఉన్నాయి. ఆర్ఎంపీ వైద్యులు అధిక ఫీజులు వసూళ్లు చేసి ప్రజలను దోపిడీ చేస్తున్నారు. అనుమతి లేని

● వివరాలు 2లో

కోరికలు తీరాలంటే.. కోకా కట్టాల్సిందే.

ఆదోని మార్చి 14 ప్రభాతవార్త.

సహజంగా మగవారు ఆడవేషధారణలో చూడటం ఒక జంబలకడిపంబ సినిమాలో చూసి ఉంటాం కానీ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కర్నూలు జిల్లా ఆదోని మండలం సంతే కుడ్లురు గ్రామంలో హోలీ పండుగ వచ్చిందంటే జంబలకిడిపంబ సినిమా తరహాలో వింత ఆచారం కొనసాగుతోంది. తరతరాల నుంచి ఈ సంప్రదాయం నడుస్తోంది. మగాళ్లు హోలీ రోజున చీరలు కట్టుకుని మహిళల్లా సింగారించుకుంటారు. భక్తి శ్రద్ధలతో రతి మన్మథుడికి పూజలు చేస్తారు.హోలీ రోజున సంతెకుడ్లురు గ్రామంలో మగాళ్లంతా చీరలు కట్టుకుని, నగలు, పూలు సింగారించుకొని అలంకరణ చేసుకుంటారు. హోలీ సందర్భంగా తమ గ్రామంలో తరతరాలుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం ఇలా చేస్తారు. ఇక్కడికి పక్క రాష్ట్రం కర్ణాటక నుంచి కూడా చాలా మంది తమ మొక్కులను తీర్చుకుంటారు . పురుషులు ఆడవాళ్ల మాదిరిగా వేషధారణ చేసుకుని పూజిస్తే అనుకున్న పనులు కోరికలు నెరవేరుతాయని వారి నమ్మకం. ప్రతి ఏటా మేము ఈ హోలీ పండుగ రోజున ఈ ఉత్సవం జరుపుకుంటాము. మా తాత ముత్తాతల నుంచి ఈ పండుగను జరుపుకోవడం ఆచారంగా వస్తుంది . ఇలా వేడుక నిర్వహించుకోవడం వల్ల మేము అనుకున్న కోరికలు తీరుతాయి . ఆరోగ్య సమస్యలు, పెళ్లి సమస్య, విద్యా పరమైన ఎలాంటి సమస్యలు వచ్చినా మేము మెక్కుకుంటాం. ఇలా భక్తి శ్రద్ధలతో పూజలు చేయడం వల్ల మా కోరికలు నెరవేరుతాయి. ఇది జంబలకడి పంబ తరహా లాంటి ఉత్సవం. ఈ పండుగ రెండు రోజులపాటు జరుగుతుందని గ్రామస్తులుతెలిపారు

అడవిలో అగ్ని ప్రమాదాలపై అటవీ శాఖ ఆధ్వర్యంలో కళాజాత

: పర్యావరణం వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్య

: ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ సాయిబాబా ఆదేశాలతో అవగాహన కార్యక్రమం

ఆత్మకూరు మార్చి14 ప్రభాతవార్త వేసవికాలంలో అడవికి నిప్పు పెడితే మానవాళికే పెనుముప్పుగా మారుతుందని బైర్లూటి రేంజ్ అధికారి కృష్ణ ప్రసాద్ తెలిపారు శుక్రవారం మండల పరిధిలోని సిద్ధపల్లి సిద్దాపురం పెద్దనంతపురం గ్రామాలలో అడవుల సంరక్షణ వన్యప్రాణుల సంరక్షణపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహన కల్పించడంలో ముందుండేందుకు అటవీ శాఖ ఆధ్వర్యంలో కళా జాత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో బైర్లూటి రేంజ్ అధికారి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆత్మకూరు వన్యప్రాణి విభాగం డిప్యూటీ డైరెక్టర్ సాయిబాబా ఆదేశాలతో కళా జాత కార్యక్రమాన్ని నిర్వహించి అడవుల సంరక్షణపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు ముఖ్యంగా అడవికి సమీపంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు వన్యప్రాణులను వేటాడితే శిక్ష తప్పదని హెచ్చరించారు అనుమతులు లేకుండా అడవిలోకి ప్రవేశిస్తే అడవి హక్కుల చట్టం కింద కేసులు నమోదు చేస్తామని వివరించారు అడవుల సంరక్షణ వన్యప్రాణుల సంరక్షణ చేసే విధంగా గ్రామీణ ప్రాంత ప్రజలు అటవీ శాఖ అధికారులకు సహకరించే విధంగా ముందుకు రావాలని తెలియజేశారు రైతుల పంట పొలాలలో వన్యప్రాణులు నష్టం కల్పిస్తే వాటికి హాని కలిగించకుండా అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకొని వస్తే నష్టపరిహారం చెల్లించే విధంగా అటవీ శాఖ అధికారులు ముందుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ మధుబాబు కుమార్ ఎఫ్ బి ఓ సారమ్మ కళాజాత బృందం గ్రామీణ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఒంటి పూట.. బడి గంట మోగెనంట..!

(మొదటి పేజీ తరువాయి) : పోషకాలతో కూడిన భోజనానికి ఎనలేని డిమాండ్ పెరిగిన విషయం తెలిసిందే..98శాతం విద్యార్థులు పాఠశాలల్లోనే భోజనాలు ఆరగిస్తున్నారు. భోజన సమయం అంటూ ఉత్తర్వుల్లో ప్రత్యేకంగా కేటాయించనప్పటికీ ఒంటిపూట బడి ముగిసిన అనంతరం భోజనం పెట్టాల్సి ఉంది. అందరూ విద్యార్థుల భోజనాలు పూర్తయిన తర్వాత పాఠశాలలను మూసివేస్తారు. జిల్లాలో అన్ని పాఠశాలలు ఒంటిపూటను అమలు చేయాల్సిందే: సామేల్ పాల్, జిల్లా విద్యాధికారి.. ఈ నెల 15వ తేది నుంచి ఒంటిపూట బడులంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే శనివారం నుంచి పాఠశాలల్లో ఒంటిపూట బడులు మొదలు కానున్నాయి..ప్రైవేట్ పాఠశాలలు సైతం పక్కాగా ఈ విధానం అమలు చేయాలి. నిర్ణీత సమయపాలన పాటించాలి. పాఠశాల సమయం ముగిసేలోపు మధ్యాహ్నభోజనం పిల్లలకు అందివ్వాలి. తాగునీరు అందుబాటులో ఉంచుకోవాలి. ప్రభుత్వం నిర్దేశించిన విది విధానాలు పక్కగా పాటించి ఒంటిపూటను అమలు చేయాల్సిందే..

అందరూ..శంకర్‌దాదాలే..!

(మొదటి పేజీ తరువాయి) : మెడికల్ షాపులు పెట్టుకుని నాసరిక మందులు విక్రయిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

ఆరోగ్య ఉప కేంద్రం ఉన్నా ఉపయోగం లేదు– గాదిలింగప్ప, గూళ్యం గ్రామం (ఫోటో నం. 01డీ) గూళ్యం గ్రామంలో పది వేల జనాభా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని పలుమార్లు జిల్లాధికారులకు విన్నవించాం. అయినా ప్రయోజనం లేదు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఉంది. ఆరోగ్య ఉపకేంద్రం ఎప్పుడు చూసినా మూతపడి ఉంటుంది. ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు ఎప్పుడు వస్తారో తెలియదు. దీంతో ప్రజలు ఆర్ఎంపీ వైద్యులను ఆశ్రయించి అరకొర వైద్యంతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అధికారులు స్పందించి గూళ్యంలో ఆసుపత్రి నిర్మించాలి.

ఆర్ఎంపీ వైద్యులపై చర్యలు తీసుకుంటాం– మసూల్‌వలీ, వైద్యాధికారి, హోలహర్వీఅనుమతి లేకుండా ఆర్ఎంపీ క్లీనిక్‌లు, మెడికల్ షాపులు నిర్వహిస్తున్న ఆర్ఎంపీ వైద్యులపై చర్యలు తీసుకుంటాం. మెడికల్ షాపులు, ఆర్ఎంపీ క్లీనిక్‌లు పరిశీలించి అనుమతి లేని వాటిని సీజ్ చేస్తాం. ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటాం.

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

కల్లూరు, మార్చి 14, ప్రభాతవార్తః ప్రతినెల మూడవ శనివరం చేపట్టే కార్యక్రమాల అధారంగా ఆదర్శ స్వచ్ఛత గ్రామం అవార్డు కొరకు గ్రామాలను ఎంపిక చేయడం జరుగుతుందని గ్రామ పంచాయితీల్లో శానిటేషన్‌చేపట్టాలి. అదేవిధంగా మన సిపిఆర్ జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు కార్య క్రమాలు చేపట్టాలని స్వచ్ఛత గ్రామ సభ నిర్వహించాలని గ్రామాల్లో కాల్వల శుభ్రత, రోడ్ల ప్రక్కన, స్కూల్ వద్ద, టెంపుల్ వద్ద మరియు పబ్లిక్ స్థలాల్లో చెత్తా చేదారం లేకుండా ప్లాస్టిక్ నిషేదించేలా చేయాలి. అలాగే వారి వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, సంరక్షణపై ప్రతి గ్రామ పంచాయితీ మేజర్ పంచాయితీల్లో ప్లాస్టిక్ నిషేదిత పంచాయితీలుగా కార్యక్రమం చేపట్టాలని కల్లూరు మండలం ఎంపీడిఓ జి నాగశేషాచలరెడ్డి తెలిపారు.

కృష్ణంపల్లె ఉరుసు మహోత్సవాలు

చాగలమర్రి, మార్చి 14, ప్రభాతవార్త

మండలసరిహద్దు పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో వెలసిన జమాల్‌వలి ఉరుసు మహోత్సవాలు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉరుసు మహోత్సవాలకు కర్నూలు, నంద్యాల, అనంతపురం, తాడిపత్రి, కడప, ప్రకాశం, మైదుకూరు, పోరుమామిళ్ల, తదితర ప్రాంతాల నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలి వస్తారని కమిటీసభ్యులు తెలిపారు. శుక్రవారం గంధం, శనివారం ఉరుసు,బండలాగుడు పోటీలు నిర్వహిస్తారన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి అన్నప్రసాద వితరణ ఏర్పాటుచేశామన్నారు. ఉరుసు మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండ పోలీసుబందోబస్తు ఏర్పాటుచేశారు.

విద్యుత్ వినియోగదారులు సహకరించండి

– నేడు వెల్దుర్తి,రామళ్లకోట,కలుగోట్ల పరిధిలో ఉదయం 9నుంచి 1గంట వరకు విద్యుత్‌అంతరాయం

వెల్దుర్తి,మార్చి14,ప్రభాతవార్త : వెల్దుర్తి మండల పరిధిలోని వెల్దుర్తి,కలుగోట్ల,రామళ్లకోట సబ్‌స్టేషన్ పరిధిలో మూడవ శనివారంరోజు కావడంతో విద్యుత్‌లైన్లు,సబ్‌స్టేషన్ నిర్వహణలో భాగంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఇ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు. అదేవిధంగా వ్యవసాయానికి త్రీఫేస్ విద్యుత్ వేళలు ఉదయం 5గంటల నుంచి 9గంటల వరకు,మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం6గంటల వరకు ఉంటాయన్నారు.

వార్తకు స్పందన

– విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కంచ ఏర్పాటుచేసిన అధికారులు

ఆలూరు రూరల్, మార్చి14, ప్రభాతవార్త: రక్షణలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో విద్యార్థులకు మరియు అటుగా వెలుతున్న రైతులకు ప్రమాదం పొంచి ఉందని గతంలో ప్రభాతవార్త కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు. ఆలూరు కాస్మొటిక్ క్లబ్ వెనుక భాగంలో రక్షణ లేకుండా ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ఆ ఏరియాలో ఉదయం పూట ఎద్దులబండ్ల మీద రైతులు కూలీలతోపాటు విద్యార్థులు వెలుతుంటారు. అంతేకాకుండా ప్రతి బుధవారం వారపు సంత అదే ఏరియాలో ఉండడంతో అదే రస్తాలో చుట్టుపక్కల ఉండే రైతులు, వ్యాపారస్తులు నడుచుకుంటూ వెలుతుంటారు. ఈ విషయం పై గతనెల ప్రభాతవార్త కథనం ప్రచురించడంతో విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచను ఏర్పాటు చేశారు. ఈ వార్తను ప్రచురించినందుకు ప్రభాతవార్తకు ఆ కాలనీవాసులతోపాటు ఇటు రైతులు, వారపు సంతకు వచ్చే వ్యాపారస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

అపస్మారక స్థితిలో చిన్నారి మృతి

ఉయ్యలవాడ, మార్చి 14, ప్రభాతవార్తః

మండల పరిధిలోని ఆర్ పాంపల్లె గ్రామంలో ఉన్న నెలబోయిన శివుడు, శిరిషల కుమార్తె హారిణి (5) గల చిన్నారి అవ్వ తాతల ఇంటిలో ఏవరు లేనిసమయంలో ఎక్స్‌పేర్ అయిన మాత్రలు తినడంతో చిన్నారి అక్కడికక్కడే స్పృహకోల్పోయి పడిపోవడంతో వెంటనే గుర్తించి కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. అక్కడ కోలుకోలేక చిన్నారి శుక్రవారం మృతిచెందినట్లు సమీప బంధువులు తెలిపారు.

నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనపు ఆర్థికసహాయం విడుదల

–ఎంపిడిఓ సుహాసినమ్మ

వెల్దుర్తి,మార్చి14,ప్రభాతవార్త : ఏపిఎస్‌హెచ్‌సిఎల్ పిఎంఏవై1.0 కింద ఎస్సీ,ఎస్టీలు,బిసి లబ్దిదారులకు నిర్మాణంలో ఉన్న గృహాములకు యూనిట్ ఖర్చుకు అదనంగా అదనపు ఆర్థికసహాయం విడుదల చేసినట్లు ఏపిఎస్‌హెచ్‌సిఎల్ ఎండి రాజాబాబు ,ఐఏఎస్ ఉత్తర్వులు ఇచ్చినట్లు వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ తెలిపారు.హౌసింగ్ ఏఇ బాలక్రిష్ణ,వర్క్‌ఇన్‌స్పెక్టర్ గిడ్డప్పలు సర్కులర్ కాపీని ఎంపిడిఓకు అందించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఎస్సీ,బిసి లబ్దిదారులకు రూ.50వేలు, ఎస్టీలకుర.75వేలు,పివిటిజిలకు రూ.1లక్ష వరకు మంజూరు చేయబడిన అదనపు ఆర్థికసహాయం అందించడానికి ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసిందన్నారు.అదనపు ఆర్థికసహాయం 4 దశల్లో లబ్దిదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్‌కు సైతం హౌసింగ్ సిబ్బంది సర్కులర్ కాపీని అందజేశారు. బలరాంగౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వమని ఇళ్లు కట్టుకోలేక ఇబ్బందులు పడి నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనపు ఆర్థికసహాయంను ప్రభుత్వం అందించనున్నట్లు ఆయన తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

బనగానపల్లె, మార్చి14, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణ పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈఈ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. మూడవ శనివారం కావడంతో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు బనగానపల్లె సబ్‌స్టేషన్, పాతపాడు సబ్‌స్టేషన్ మరియు పసువల సబ్‌స్టేషన్లల్లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని కావునా విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు. అలాగే రైతులకు శనివారం ఒక్కరోజు మాత్రమే 9గంటల ఉచిత విద్యుత్ ఉదయం 4గంటల నుండి 9గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 1గంట నుండి 5గంటల వరకు త్రీ ఫేస్ సప్లయ్ ఇవ్వబడునని ఆయన తెలిపారు.

నేటి నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలి

–ఎంఇఓ ఇందిర

వెల్దుర్తి,మార్చి14,ప్రభాతవార్త : కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి యస్.శామ్యూల్‌పాల్ ఉత్తర్వుల మేరకు అకడెమిక్ క్యాలెండర్,2024–25 ప్రకారం ఈనెల మార్చి15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఎంఇఓ–1 ఇందిర అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ యాజమాన్యములలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఒంటిపూట బడులు మార్చి15 నుంచి ఏప్రిల్23వ తేది వరకు ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించాలన్నారు.అదేవిధంగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాలు గల పాఠశాలల్లో మధ్యాహ్నం 1.15 నుంచి సాయంకాలం 5.00 వరకు పాఠశాలలు పనిచేయాలన్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఆయా గ్రామపంచాయతీలు,ఆర్‌డబ్ల్యూయస్ సహకారంతో త్రాగునీటి వసతి ప్రతి పాఠశాలలో ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పాఠశాలలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పాఠశాల సమయం ముగిసిన తర్వాత మధ్యాహ్నభోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలన్నారు.విద్యారులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఆమె సూచించారు.

విశాఖ కార్మికుల సమస్యలను పరిష్కరించని ప్రభుత్వాలు

– ప్రభుత్వాలపై తిరుగుబాటుకు పూనుకుందాం...

– ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు

ఆదోనిలీగల్, మార్చి14, ప్రభాతవార్త; రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ విశాఖ కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు, జిల్లా సమితి సభ్యులు కల్లుబావిరాజు, ఉసేని, షేక్షావలి అన్నారు. ఈ మేరకు శుక్రవారం వారు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వెంకన్న ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి రోడ్డులో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశశఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుటీల ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. విశాఖ ఉక్కు సొంత గనులు కేటాయించకుండా కొంత ప్యాకేజీ మాత్రమే ఇచ్చి నష్టాల సాకుతో వలంటరీ రిటైర్‌మెంట్ స్కీం (వీఆర్ఎస్) స్వచ్ఛంద పదవీ విరమణ పేరుతో కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని భావించిన కార్మికులకు నిరాశే ఎదురయ్యిందన్నారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వాలపై తిరుగుబాటుకు పూనుకుంటామన్నారు.

చేతి వ్రాతతోనే పరీక్షలలో మంచి మార్కులు

గోనెగండ్ల,మార్చి, 14,ప్రభాతవార్త

చేతి వ్రాత బాగుంటే పరీక్షలలో మంచి మార్కులు సాధించవచ్చునని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ షహినాపర్వీన్, హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ రాజశేఖర్ అన్నారు.శుక్రవారం గోనెగండ్ల మోడల్ స్కూల్ నందు ఒక్కరోజు హ్యాండ్ రైటింగ్ కోచింగ్‌ను ట్రైనర్ రాజశేఖర్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రైటింగ్‌లో తీసుకోవాలసిన మెలుకువలను ఆయన విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతి రాత మార్చుకుంటే వారి భవిష్యత్ మార్చుకున్నట్లు నని పిల్లలు చదువుకే పరిమితం కాకుండా చేతి రాత కూడా మార్చుకోవాలని వారు కోరారు.అనంతరం హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ రాజశేఖర్‌ను ఉపాధ్యాయులు,విద్యార్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రమణీయం శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రమణేశ్వరస్వామి కళ్యాణోత్సవం

ఆళ్లగడ్డ, మార్చి 14, ప్రభాతవార్తః

ఆళ్లగడ్డ మండలం ఆర్ కృష్ణాపురం సమీపంలో శ్రీరామతీర్థం పుటాలమ్మ క్షేత్రంలో శుక్రవారం శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రమణేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవం రమణీయంగా జరిగింది. ఈవో సాయి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు ఉత్సవ మూర్తులైన శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రమణేశ్వరస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా ఉత్సవమూర్తులను కళ్యాణమండపానికి చేర్చారు. అర్చకుల వేదమంత్రాల మధ్య నాంది పురుష సూక్త పటించి తంతు నిర్వహించారు. జిలకర బెల్లం కంకరధారణ తంతుతో పాటు భక్తులు కళ్యాణోత్సవం తిలకిస్తుండగా మాంగల్యధారణ తంతు నిర్వహించారు. ఈకళ్యాణోత్సవానికి కృష్ణాపురం నుండే కాక ఆళ్లగడ్డ, చాగలమర్రి, ముత్యాలపాడు, దొర్నిపాడు, ఉయ్యలవాడ, తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు చేరివచ్చారు. ఈబ్రహ్మోత్సవ కాలం నందు గుండా మణి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది.

హోలి సంబరాల్లో అపశ్రుతి

వెల్దుర్తి,మార్చి14,ప్రభాతవార్త

మండల పరిధిలోని రత్నాపల్లి గ్రామ సమీపంలో నర్సయ్యకు చెందిన ఇటుకల బట్టీల వద్ద కార్మికులు గురువారం అర్ధరాత్రి హోలి సంబరాలు చేసుకున్నారు.బోగిమంటలు లాగా మంటలు వేసి రంగులు చల్లుకొని వారు చిందులు వేశారు.అయితే ప్రమాదవశాత్తు బంటు అనే కార్మికుడు ఆ మంటల్లో పడ్డాడు.అయితే అతని ఎడమ చేతికి కాలిన గాయాలు అయ్యాయి.దీంతో వారు వెల్దుర్తి సిహెచ్‌సికి వైద్యచికిత్సల నిమిత్తం తరలించారు.వైద్యులు,వైద్యసిబ్బంది వైద్యచికిత్సలు అందించారు.మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో తరలించారని తెలిసింది.

ఘనంగా జనసేన పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆళ్లగడ్డ, మార్చి 14, ప్రభాతవార్తః

ఆళ్లగడ్డ జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు ఇరిగెల సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆళ్లగడ్డలోని జనసేన పార్టీ 12వ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను అవిష్కరించి కేక్ కటిచేసి అభిమానులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి పోరాట పటిమచేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పీఠాపురంలో జనసేన జయకేతనం ఎగురవేస్తున్నారన్నారు. భారీ బహిరంగ ఉత్సవం జరుగుతుందని ఈసభకు మహాకుంభమేళా రీతిలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొంటున్నారన్నారు. వారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. భారీ సభకు వెళ్లిన ప్రతిఒక్కరు తమ ఇంటికి జాగ్రత్తగా చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

సమిష్టిసహకారం అవసరం

చాగలమర్రి, మార్చి 14, ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతదివాస్ కార్యక్రమానికి ప్రజల సమిష్టి సహకారం అవసరమని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ప్రతి నెల మూడవ శనివారం వ్యక్తిగత, పరిసరాల శుభ్రతకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం చరిత్రలో మరువలేమన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యసంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాంధీసెంటరు నుంచి పాతబస్టాండు వరకు పురవీధులలతో ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పించాలన్నారు. బహిరంగప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయకుండ, రోడ్డుపై వృథా నీరు పారకుండ ఇంకుడు గుంతలు ఏర్పాటుచేయడాన్ని ప్రోత్సహించాలన్నారు. పొడిచెత్త,తడిచెత్త వేరుచేయుట, కాచి చల్లార్చిన నీటిని తాగడం అవసరమన్నారు. రోడ్డు ఇరుప్రక్కల పాఠశాలలు, దేవాలయాలు, బహిరంగప్రదేశాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. స్వచ్ఛత గ్రామసభలో మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయంసహాయకసంఘాల, సచివాలయసిబ్బంది, ప్రజాసంఘాలు, స్వచ్ఛంధసేవాసంస్థ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థిని అదృశ్యం

బనగానపల్లె, మార్చి14, ప్రభాతవార్త: బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల నందివర్గం గ్రామానికి చెందిన ఊసల్ల ఉమామహేశ్వరి(17) అనే విద్యార్థి అదృశ్యమైనట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ఊసల్ల రంగస్వామి, ఊసల్ల లక్ష్మమ్మ దంపతుల కుమార్తె ఊసల్ల ఉమామహేశ్వరి పాణ్యం ప్రభుత్వ కళాశాల నందు ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం చదువుతోందన్నారు. ఈనెల 13వ తేదిన ఉదయం 8గంటల సమయంలో కళాశాల నందు ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్ష రాసి వస్తానని ఇంటి నుండి బయలుదేరిందన్నారు. మధ్యాహ్నం అయినప్పటికి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కళాశాల నందు, చుట్టుపక్కల గ్రామాల్లో బంధువుల వద్ద విచారించగా ఎటువంటి ఆచూకీ తెలియరాలేదన్నారు. ఈ విషయమై విద్యార్థిని తల్లి ఊసల్ల లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు.

నాయి బ్రహ్మణుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కర్నూలు హాస్పిటల్, మార్చి 14, ప్రభాతవార్తః

నాయి బ్రహ్మణుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగానే అదరణ–3 పథకానికి అడుగులు వేస్తుందని నాయి బ్రహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్ పేర్కొన్నారు. నాయి బ్రహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదరణ–3 పథకానికి 2025–26 బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించిందని అలాగే సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కోసం రూ.150 కోట్ల నిధులు కేటాయించడం, సంతోషకరమన్నారు. దేవాలయాల్లో నాయి బ్రహ్మణులకు పాలకమండలి సభ్యులుగా అవకాశం కల్పిస్తామని చెప్పడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రతి జిల్లాలో వాయిద్య కళాకారులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాల ద్వారా ఉత్తమ నైపుణ్యాలు పెంచడానికిచర్యలు తీసుకోవాలని కోరామన్నారు. కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షలు సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన నాయి బ్రహ్మణ వాయిద్య కళాకారులకు ప్రతినెల రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని బార్‌బార్ షాపులో పనిచేస్తున్న నాయి బ్రహ్మణ వృత్తి దారులకు ఉచిత భీమా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని విజయకుమార్ తెలిపారు. సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఉమాదేవి, నియోజకవర్గ రాష్ట్ర డైరెక్టర్లు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికే ప్రజా చైతన్య యాత్ర

దేవనకొండ, మార్చి14, ప్రభాతవార్త; గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికే ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.వి.నారాయణ, బి.వీరశేఖర్‌లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కుంకనూరు గ్రామంలో ప్రజా చైతన్యయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్యయాత్రను చేపట్టడం జరిగిందన్నారు. ఈ యాత్రలో ప్రజలు పాల్గొని తమ సమస్యలను తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంతోనైనా తమ సమస్యలు పరిష్కారమవుతాయని, బడ్జెట్‌లో రాయితీలు ఏవైనా ప్రకటిస్తారని తొమ్మిది నెలలుగా ఆశతో ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురయ్యిందన్నారు. ఈ ప్రభుత్వానికి కూడా మాటలకు చేతలకు పొంతనలేదన్నారు. విద్యుత్ చార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచబోమని చెప్పిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల నుంచే విద్యుత్ భారాలు వేయడం మొదలు పెట్టారన్నారు. ఇప్పటికీ 16 వేల కోట్లు విద్యుత్ భారాలను ప్రజ

మంత్రి, కలెక్టరు గ్రీవెన్స్‌కు వచ్చిన సమస్యలకు పరిష్కారం

కోవెలకుంట్ల, మార్చి 14, ప్రభాతవార్త రోడ్లుభవనాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి నిర్వహించిన ప్రజాసమస్యలవేదికలో వచ్చిన విద్యుత్ సమస్యలకు, కలెక్టరు గ్రీవెన్స్‌కు వచ్చిన సమస్యలకు పరిష్కారం చూపించామని కోవెల కుంట్ల సబ్‌డివిజన్ ఎఇ సిహెచ్.అనంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కోవెలకుంట్ల మండల పరిషత్ సభలో వెలగటూరుసర్పంచ్ ఎల్‌వి.సుధాకరరెడ్డి చేసిన ఫిర్యాదుమేరకు అక్కడికి వెళ్లి విద్యుత్ అక్రమ వినియోగంపై విచారణ చేపట్టామన్నారు. అయితే అక్కడ సింగిల్‌ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా మినరల్‌వాటర్ ప్లాంటుకు విద్యుత్ మీటరు ద్వారా సక్రమంగా విద్యుత్ వినియోగం జరుగుతున్నదని ఆయన చెప్పారు. అక్కడే రోడ్డు వెంట ప్రక్కన విద్యుత్ తీగెలు ఒరిగాయని వచ్చిన ఫిర్యాదు మేరకు వాటిని సరిచేశామన్నారు. వీటితో పాటు 11కెవి వెంట ఉన్న విద్యుత్ పోల్ సమస్యలు పరిష్కరించా మన్నారు. తాను బాధ్యతలు చేపట్టి నెలమాత్రమే అయిన గ్రీవెన్స్‌లో రాని సమస్యలకు తానే ఆయా వీధుల్లో పర్యటించి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తూ కొరతగా ఉన్న 20 విద్యుత్ పోల్‌లను అమర్చామాన్నరు. కోవెలకుంట్ల పట్టణంలో అంకాళమ్మ గుడి వద్ద ఉన్న సమస్యను, క్రిస్టియన్ స్మశాన వాటిక వైపు వెళ్లే విద్యుత తీగెల సమస్యను త్వరితగతిన పరిష్కరించానని తెలియజేశారు. త్వరలో మిగిలి ఉన్న వాటికి కూడ పరిష్కారం చూపిస్తానని మంత్రి, కలెక్టరు గ్రీవెన్స్‌కు వచ్చిన రాబోవు సమస్యలకు తాను తన సిబ్బంది పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. మండలకేంద్రమైన దొర్నిపాడులో, క్రిష్టిపాడు గ్రామంలో నెలకొన్న విద్యుత్ దిమెమ్మల సమస్యలు పరిష్కరించి అక్కడి ప్రజలను ప్రమాదాల బారినపడకుండ ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని ఎఇ తెలిపారు.

రాయితీపై వ్యవసాయ యాత్రికరణ పనిముట్లు

-వ్యవసాయ పరికరాల కోసం ధరఖాస్తు చేసుకోండి -ఏవో పవన్ కుమార్

వెలుగోడు, మార్చి14, ప్రభాతవార్తః వ్యవసాయ యాత్రికరణలో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం రైతు సేవా కేంద్రాల్లో ధరఖాస్తుచేసుకొని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ బ్యాటరీ స్ప్రేయర్లు, ఫుట్ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ దుక్కు, దమ్ము సెట్లు, రోబో వేటర్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లను 50 శాతం సబ్సిడీతో అందించనున్నట్లు చెప్పారు. 2024-25 సంవత్సరానికి గాను రైతులకు 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను సరఫరా చేసేందుకు నిధులు మంజూరైనట్లు జిల్లా నుండి రైతు సేవా కేంద్రాల వరకు వ్యవసాయ పనిముట్లు టార్గెట్ ఇవ్వడమైందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా వ్యవసాయ శాఖ నుంచి సబ్సిడి ద్వారా వ్యవసాయ పరికరాలు పొందని సన్న చిన్నకారు రైతులు అర్హులన్నారు. ఏపీ అగ్రోస్ ద్వారా వివిధ కంపెనీల నుండి వ్యవసాయ యంత్రాల పనిముట్లు రైతులకు సప్లయి చేస్తున్నారు. అసక్తిగల రైతులు వినియోగించుకోవాలని ఏఓ కోరారు. మరింత సమాచారం కొరకు స్థానిక రైతుసేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాల్సిందిగా రైతులను ఏవో కోరారు.

శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం

బనగానపల్లెరూరల్, మార్చి14, ప్రభాతవార్తః బనగానపల్లె మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవీరాట్‌కు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ స్వామికి ప్రత్యేక హోమాలు..

:-స్వామికి 40 రోజుల మండలం పూజలు..

కోసిగి, మార్చి 14, ప్రభాతవార్త : పద్మశాలి కులబాంధవ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక హోమాలు నిర్వహించి ఆలయ ముఖద్వార గోపుర స్థాపనచేసి 40 రోజుల మండలం ప్రత్యేక పూజలను చేపట్టారు..శుక్రవారం స్థానిక మార్కడేయస్వామి ఆలయంలో ఆదోనికి చెందిన వేద పండితులు గరుడాద్రి వెంకటసుబ్బయ్య శాస్త్రి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వీరేష్ స్వామి, ధర్మకర్త యంగలి ఆంజనేయులుల నేతృత్వంలో విశేష పూజలుచేపట్టారు..పద్మశాలి కులబాంధవ్యులు వందలాది మంది భక్తుల మధ్య స్వామి వారికి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు పఠిస్తుండగా స్వామి వారికివేకువజాము నుంచే జలాభిషేకం, రుద్రాభిషేకం, వెండి కవచ అలంకరణ, ఫలపుష్పాలు అలంకరించి మహా మంగళ హారతిలు గావించి ప్రత్యేక పూజలుచేపట్టారు.. భక్తులు ఘనంగా హోమాలు నిర్వహించారు.. ఆలయకమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆలయగోపుర నిర్మాణానికి భారీ విరాళం అందించిన పద్మశాలి కుల బాంధవ్యులకు శాలువ, మెమెంటో అందించి సన్మానం చేసారు.. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు..

కారల్‌మార్క్స్ ఘన నివాళులు

నందికొట్కూరు,మార్చి 14,ప్రభాతవార్త: శాస్త్రవేత్త,తత్వవేత్త,ఆర్థికవేత్త,సామాజికవేత్త,పాత్రికేయుడు సోషలిస్టు విప్లవకారుడు కారల్‌మార్క్స్ 142వ వర్ధంతి సంధర్భంగా సిపిఐ నాయకులు ఘనంగా నివాళీలు అర్పించారు. శుక్రవారం స్తానిక జైకిసాన్ పార్కులో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు.సిపిఐజిల్లా నాయకులు వి.రఘురాంమూర్తి,పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనువాసులు మాట్లాడుతు ప్రపంచ మానవాళీ సమస్యలను ఒక శాస్త్రీయమైన పరిష్కారాన్ని చూపిన మహానీయుడు కారల్‌మార్క్స్ అని శ్రమ దోపిడి విలువ వర్గం వీటన్నింటిని సంభంధించి లోతుగా విశ్లేషించి మన ముందుంచిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపి మహిళా సంఘం నాయకురాలు రజిత, యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి తోనే దేశం అభివృద్ధి

: నెరనికి సర్పంచ్ వనమ్మ

హోళగుంద మార్చి 14,ప్రభాతవార్త: మండల పరిధిలోని నెరనికి గ్రామంలో నూతనంగా జడ్పిటిసి నిధులతో సి సి రోడ్డు పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ వన్నమ్మ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప సర్పంచ్ తనయుడు సోమప్పలు మాట్లాడుతూ నెర నీకి గ్రామంలోని జడ్పీటీసీ నిధులతో 5 లక్షలతో దానప్ప ఇంటి నుంచి గోవింద ఇంటి వరకు సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు.గ్రామంలో రోడ్డు లేక ప్రజలు నానా అవస్థలు పడేవారుఅని తెలిపారు..ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి, దర్గప్ప, కోగిలతోట సవరప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు....

ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నాకు అభినందనలు

: ఇంటర్నేషనల్ వాలీబాల్ క్రీడాకారుడు తులసిరెడ్డి

ఆత్మకూరు,మార్చి14,ప్రభాతవార్త: క్రీడలను ప్రోత్సాహిస్తూ ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందించదగినవి అని ఇంటర్నేషనల్ వాలీబాల్ క్రీడాకారుడు తులసిరెడ్డి తెలిపారు. శుక్రవారం చిత్తూరు నుంచి శ్రీశైలంకు వెళ్తూ పట్టణంలోని స్పోర్ట్స్‌క్లబ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ వారు ఎన్‌టిఆర్ కేవికే స్టేడియంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా వాలీబాల్, కబడ్డి, ఖోఖో, షటిల్, బాల్‌బ్యాట్మింటన్, తైక్వాండో, బాక్సింగ్ నిర్వహిస్తున్నారని ఇది గర్వించదగ్గ విషయమన్నారు. రానున్న రోజుల్లో ఆత్మకూరు పట్టణంలో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా, ఆఫిసు సెక్రటరి బేగ్, తైక్వాండో గౌరవ అధ్యక్షులు నాయబ్ సయ్యద్ అసదుల్లా, టైగర్‌బాబు, ముర్తుజావలి, ఖోఖో కోచ్ మహెబుబ్ పాల్గొన్నారు.

ట్రైసైకిలు వితరణ

చాగలమర్రి, మార్చి 14, ప్రభాతవార్త : మండలకేంద్రమైన చాగలమర్రి పాతబస్టాండులోని జిఎంఎస్ ఆగ్రో ఆవరణంలో దివ్యాంగులు సురేష్‌కు ట్రైసైకిలును టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్వర్‌బాష శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎంఎస్ ఆగ్రో ఇండస్ట్రీస్ అధినేత కొలిమిమాబుషరీఫ్, అలంశగారిహనీఫ్‌లు కలిసి రూ.8వేలు విలువచేసే ట్రైసైకిలు, ఒక జత గుడ్డలు ఇచ్చారన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పేదలకు దానధర్మాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అలంశాగారి మౌలాలి, కొలిమిషబ్బీర్, అప్రాఫ్, లాజం, పి.రమ్యగారిగౌస్‌మొద్దీన్, జెట్టిబాలుడు, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మాయిపల్లె తండాలో హోలీ సంబరాలు

కొలిమిగుండ్ల, మార్చి14, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఉమ్మాయిపల్లె తండాలో హోలీ పండుగ సందర్భంగా సర్పంచ్ లక్ష్మిదేవి ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరుకున్నారు. ఈ మేరకు ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుని గ్రామంలో హోలీ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్‌ఇన్‌స్పెక్టర్ జయనాయక్, మాజీ సర్పంచ్ పీరు నాయక్, జయచంద్ర నాయక్, శంకర్ నాయక్, రాము నాయక్, బీకే నాయక్, శ్రీను నాయక్ తదితరులతోపాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం వార్షికోత్సవం

నందికొట్కూరు,మార్చి 14,ప్రభాతవార్త: పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీఅయ్యప్పస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం గణపతి పూజ, హోమం,స్వామివారికి అభిషేకం గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అనంతరం మహా మంగళహారతి,భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నారాయణస్వామి, రాముడుస్వామి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఫినాయిల్ తాగి వ్యక్తి మృతి

కొలిమిగుండ్ల, మార్చి14, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామంలో ఓ వ్యక్తి ఫినాయిల్ తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కొలిమిగుండ్ల సీఐ ఎం.రమేష్‌బాబు శు క్రవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మొట్టె చిన్న రామయ్య(30) ఉదయం మద్యం సేవించడానికి రూ.500లు ఇవ్వాలని భార్య దాసరి శోభను అడగ్గా ఆమె ఇవ్వకపోవడంతో తాగుడుకు బానిసైన మొట్టె చిన్న రామయ్య డబ్బులు ఇవ్వలేదని ఇంట్లో ఉన్న ఫినాయిల్ తాగి మృతి చెందాడన్నారు. ఈ మేరకు మృతుడి భార్య దాసరి శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొలిమిగుండ్ల సీఐ ఎం.రమేష్‌బాబు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత...

విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలి

– అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు కలం ప్రహ్లాద్

ఆదోనిలీగల్, మార్చి14, ప్రభాతవార్త; తెలుగులో ఉత్తమ పఠనం, ఉత్తమ లేఖనంలో ప్రతిభ కనబరిచిన నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు కలం ప్రహ్లాద్ కథల పుస్తకాలను బహుమానంగా అందజేశారు. విద్యార్థులు సామాజిక విలువలతో కూడిన పుస్తకాలను అధ్యయనం చేస్తూ సాహిత్యాభిరుచిని పెంపొందించుకుని, భావిరచయితలుగా తెలుగుభాషకు వన్నె తేగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పాఠశాలలో పదో తరగతిలో 370 మంది విద్యార్థుల్లో దాదాపు 20 మంది విద్యార్థులు తెలుగుభాష పటనం, లేఖనంలో అద్భుత ప్రతిభను కనబరిచినందుకు వారిని అభినందించారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని, చదువులో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని గ్రామస్తులు సహకరించాలి

డి ఎల్ పి ఓ నూర్జహాన్

హోళగుంద మార్చి 14,ప్రభాతవార్త: హోళగుంద గ్రామస్తుల ప్రతి ఒక్కరు చెత్త నుండి సంపద తయారీ కేంద్రన్ని సహకరించాలని డిఎల్పిఓ నూర్జహాన్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ ఈ ఓ పి ఆర్ డి చక్రవర్తి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ లు అన్నారు ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రమైన హోళగుంద లోని పెద్ద చెరువు పక్కలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి నిర్వాణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎల్పిఓ నూర్జహాన్ హాజరై మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్తను ఏ విధంగా తీసుకొని రావలసిన పద్ధతిపై సిబ్బందికి సూచనలు అందించారు అనంతరం వారు మాట్లాడుతూ తడి చెత్త ను సులభంగా సేకరించడం బిన్ బ్యాగ్ ద్వారా తడి చెత్తను ప్రతి రోజు సేకరించేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని సూచించారు కానీ పొడి చెత్తను ప్రతి రోజు సేకరించవలసిన అవసరం లేదున్నారు అందుకు గాను గ్రామంలోని అన్ని కుటుంబాలకు, కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ ఈ విషయంగా మైకుల ద్వారా దండోరా కొట్టించి గ్రామస్తులకు పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించాలిన్నారు ప్రతి ఒక్కరూ అనుసరించెలా గ్రామంలోని ప్రతి ఇంటికి బాగ్: పొడి చెత్త వేయుటకు ఆయా ఇళ్ళలో అందుబాటులో ఉండే ఒక ఖాళి బియ్యపు సంచి లేదా గోతంను కానీ ఉపయోగించాలా గ్రామ ప్రజలకు సూచనలు అందించాలన్నారు లేదా అనువైన ఇతర ఏ అట్టి గోతంను ఇంటిలోని తలుపు వెనుక భాగంలో తగిలించడం అట్టి అమర్చుకున్న గోతంలో పొడి చెత్త అనగా పేపర్, ప్లాస్టిక్, పేపర్ కప్పులు, ప్లేట్స్, ప్రదేశంలో నైనా అమర్చుకునేలా ప్రజలకు తెలియజేయాలన్నారు తడి చెత్తను విడిగా తీసుకువెళ్ళి, ఎస్ డబ్ల్యూ పిసి వద్ద నున్న ఎన్ ఏ డి ఈ పి తొట్టెలలో వేయ్యాలన్నారు గృహస్తులు సంచిలో నింపి ఇచ్చిన పొడిచెత్తను చెత్త రవాణా వాహనం నందు తడి చెత్తతో కలపకుండా. విడిగా చెత్త రవాణా వాహనంలోని బిన్ లో లేదా వాహనం కు తగిలించుకొన్న సంచిలో గానీ వేసుకొని, ఎస్ డబ్ల్యూ పిసి కి తీసుకు వెళ్ళి, అక్కడ పొడి చెత్త నుండి ఆయా తరహా వస్తువులను వేరు చేసుకొని, వాటిని బెండెస్ కట్టి, బద్రపరచాలి అధికారులకు సూచించారు ఇలా చేయడం వలన చెత్త నుండి సంపద రసాయనం లేని ఎరువులను తయారు చేసి రైతులకు అమ్మాలని దీని ద్వారా పంచాయతీకి ఆదాయం పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మొహమ్మద్ షఫీ రాజ్ కుమార్ కురుకుంద నాగరాజ్ రంగస్వామి ఉమామహేశ్వరి నాగరాజు సర్పంచ్ తనయుడు పంపపతి పంచాయతీ సిబ్బంది మరియు ఎస్ డబ్ల్యూ పిసి సిబ్బంది పాల్గొన్నారు

హోళి..ఆనందాల కేళి..

-వాడ వాడల రంగులతో సంబరాలు..

కోసిగి, మార్చి 14, ప్రభాతవార్త : హోలీ పండుగంటేనే ఆనందం, ఉత్సాహం..చిన్నా, పెద్ద తేడా లేకుండా జరుపునే పండుగ..భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తూ కుల, మతాలకు అతీతంగా స్నేహితులు, బంధువులు ఆనందంతో జరుపునే వేడుక..హోలీ.. ఎద ఎదలో ఆనందాలను నింపే సంబురం..హోలీ..హోలీల హోలీ..చమ్మ కేలాల హోలీ అంటూ వేడుకలను శుక్రవారం కోసిగిలో ప్రజలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. సప్త వర్ణ శోభితంగా జరుపుకునే ఈ వేడుకలను చిన్నా, పెద్ద, పేదా, ధనిక అనే తేడా లేకుండా ఎంతో ఉత్సహంగా జరుపుకున్నారు. మండే ఎండల్లో మనస్సుకు హాయిని, ఆనందాన్ని ఇచ్చే ఈ పండుగ రంగురంగుల శోభాతో సాగింది..ముందు రోజు రాత్రి కాముని దహనం చేసారు. మనిషిలోని కాముకత్వం, స్వార్థం తొలగిపోవాలని పెద్ద పెద్ద మొద్దులతో కాముని కాల్చి సంతోషాలను పంచుకున్నారు. ఊరు, వాడా ఏకమై ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. ఎవరి చేతిలో చూసినా రంగుల డబ్బాలే దర్శనమిచ్చాయి..ఇళ్లలోనుండి మహిళలు సైతం బయటికి వచ్చి ఈ రంగులను చల్లుకున్నారు.

హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చినా విశ్వహిందూ పరిషత్ ముందుండి పోరాడుతుంది

కర్నూలు విద్య, మార్చి 14, ప్రభాతవార్తః హిందూ ధర్మానికి ఎప్పుడు ఎటువంటి ఆపద వచ్చినా విశ్వహిందూ పరిషత్ ముందుండి పోరాడుతుందని విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి అన్నారు. విశ్వహిందూ పరిషత్-బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్ 12న నిర వ్హించబోయే శ్రీహనుమాన్ విజయశోభాయాత్ర బలోపాసన దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని హోలీ పండుగ సందర్భంగా వన్‌టౌన్ జిమ్మిచెట్టు శ్రీలలితా పీఠం నందు స్వామిజీ శ్రీమేడా సుబ్రమణ్యంస్వామి దివ్య ఆశీసులతో వందలాది మంది మాతృమూర్తులతో జరిగే లలితా సహస్ర నామ పారాయణం అమ్మవారి హోమం కార్య క్రమం మధ్యలో విజయశోభాయాత్ర వాల్ పోస్టర్ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా టిసి మద్దిలేటి మాట్లాడుతూ హిందూ బంధువులందరిని సంఘటితం చేయడానికి ఇది ఒక సువర్ణ అవకాశమన్నారు. యువకులందరు ఈబజరంగ్‌దళ్ సంస్థలో చేరి ధర్మరక్షణకై పోరాడాలని యువకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశేష సంపర్క ప్రముఖ్ తూముకుంట ప్రతాపరెడ్డి, విహెచ్‌పి జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజులు, విహెచ్‌పి జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు, కోశాధికారి సందడి మహేష్, నీలి నరసింహా, ప్రఖండ ఉపాధ్యక్షులు బాబురావు, రామకృష్ణ, తెలుగు భగీరథ, మండ్ల హరికృష్ణ, చామిరాజు, గుంప్పిలి బాస్కర్, రాఘవేంద్రస్వామి, ప్రఖండ కనీ ్వనర్ యశ్వంత్, సింహాద్రి, దస్తగిరి, రామకృష్ణ, బాబా ప్రసాద్‌లు పాల్గొన్నారు.

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణ విధులు మినహాయించాలి ఎస్ టి యు.

ఆదోని మార్చి 14 ప్రభాతవార్త. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణ విధులనుంచి (ఇన్విజిలేటర్) దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని మరియు గర్భిణీలుగా ఉన్న ఉపాధ్యాయినిలను పాలు తాగే పిల్లలు ఉన్న ఉపాధ్యాయిలను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నుండి మినహాయింపు ఇవ్వాలని ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ మరియు అకాడమిక్ కమిటీ సభ్యులు బి.మహాదేవప్ప. ఎస్ టి యు జిల్లా అతను ప్రధాన కార్యదర్శి ఎం.సి. సుంకన్నలు ఎస్ టి యు ఆదోని మండల శాఖ ఆధ్వర్యంలో ఆదోని మండల విద్యాశాఖ అధికారిని కలిసి ఈనెల 17వ తేదీ నుండి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణ (ఇన్విజిలేషన్) విధులు నుండి అదేవిధంగా వికలాంగ ఉపాధ్యాయులను పదవీ విరమణకు దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణ (ఇన్విజిలేషన్) విధుల నుండి మినహాయించాలని ఎంఈఓ 2 గారిని కలిసి వినతి పత్రం అందించడమైనది అందుకు ఆయన ప్రతిస్పందిస్తూ ఉన్నతాధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినది ఈ సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శులు చింతకుంట రామకృష్ణ. బి.సుధాకర్ బాబు. సీనియర్ నాయకులు మనపాటి సూర్యుడు. బి.అబ్దుల్ నబీ. యస్.చిరంజీవి. కె.ప్రభన్న. జె.నాగభూషణం. పి.కాంతారావు. బి.నాగరాజు. మనోహర్. కె.అంజనయ్య తదితరులు పాల్గొన్నారు

చిన్నకంబలూరులో ముగిసిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు

రుద్రవరం, మార్చి 14, ప్రభాతవార్త

మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలోని రామాలయంలో గత నాలుగురోజులుగా సాగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి టిటిడి, హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా డా.మల్లువెంకటరెడ్డి మాట్లాడుతూ ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. వాసాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రధానఅర్చకులు వారణాసిగోపిశర్మ మహిళలకు, ఆచారాలు, వ్యవహారాలు గురించి విపులీకరించారు. కార్యక్రమ నిర్వాహకులు పెనమడివెంకటకృష్ణారెడ్డి, హెచ్‌వి.రమణారెడ్డి, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రజకులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

-ఎపి రజక కార్పొరేసన్ చైర్మన్ సావిత్రి

నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి రజకులు అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎపి రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి సూచించారు. నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీకళాశాల ఆడిటోరియంలో నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలు రజకసంఘాల నాయకులు కలిసికట్టుగా శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు రెండు వేలమంది రజకులతో సంజీవనగర్ నుంచి రామ కృష్ణడిగ్రీ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి సావిత్రి మాట్లాడుతూ రజకమహిళలకు బిసి

కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్లు ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. గతప్రభుత్వం ఐదులక్షల దోభీఘాట్లు ఇవ్వగా కూటమి ప్రభుత్వం పదిలక్షలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. షాపింగ్ కాంప్లెక్సులలో దోబీల కోసం స్టీమ్ ఐరన్ చేసుకునేందుకు 150యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చే వారని, కూటమి ప్రభుత్వం 250యూనిట్లు ఉచితంగా ఇస్తున్నదన్నారు. రజకుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె భరోసా ఇచ్చిరు. రజకులకు రక్షణ చట్టం అమలుచేయాలని రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళతామన్నారు. అలాగే నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక అధ్యక్షులుగా సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సురేష్ మాట్లాడుతూ రజకుల అభివృద్ధికి, రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ఐకమత్యంతో పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీరాములు, నందవరం శ్రీనివాసులు, వెల్ఫేర్ కమిటీ సబ్యులు నాగరాజు, ట్రెజరర్‌లు రామక్రిష్ణ, సిమెంటు మద్దిలేటి, సీడ్స్ మద్దులేటి, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటితోనే ఆరోగ్యం.

: నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం.

ఆదోని రూరల్ మార్చి 14 ప్రభాతవార్త. మండల పరిధిలోని జాలమంచి గ్రామంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళ దినోత్సవ వార్షికోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గుడిసె ఆది కృష్ణమ్మ మరియు గ్రామ సర్పంచ్ తిక్కమ్మ ఎంపీటీసీ సరోజమ్మ. కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సామాజిక నీటి శుద్ధి కేంద్రం యూనిట్ ఏర్పాటు చేయడం జరిగింది. కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని విజిట్ చేసిన గుడిసె ఆది కృష్ణమ్మ. గ్రామంలోని నివాసతుల కొరకు నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయబడింది దీని ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం కొరకు స్వచ్ఛమైన మరియు సురక్షితమైన నీటిని సరఫరా చేయడానికి వాళ్ళు ముందుకు వచ్చారు. ఈ నీటి శుద్ధి కేంద్రం గ్రామ లేదా గ్రామ పంచాయతీ ద్వారా నిర్వహించబడుతుంది. 24 గంటలు ఎల్లప్పుడూ ఏ టీ డబ్ల్యూ ద్వారా నీటిని అందిస్తుంది . దీని ద్వారా సహజ కనిజాలను పొందుతాము

ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరుస్తుంది కలుషిత నీటి ద్వారా వచ్చే వ్యాధుల నుండి పిల్లలను కాపాడ్డానికి ఈ నీళ్ల మంచి శ్రేయస్కరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాలమంచి గోవిందు బంగారు ఓసేను తదితర మహిళలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

నేటి నుంచి ఒంటిపూటబడులు

నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త

రాష్ట్రంలోని పాఠశాలలకు ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 23వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి. ఉదయం 7.45గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలవరకు తరగతులు కొనసాగుతాయి. పదోతరగతి పరీక్షలు ముగిసే వరకు మధ్యాహ్నం 1.15గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు తరగతులు ఉంటాయి.

మంత్రి బిసికి ప్రభుత్వం కీలకబాధ్యతలు

నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి

ఎస్‌సి వర్గీకరణ నివేదికపై అధ్యయనానికి ఐదుగురు మంత్రులతో కూడిన కమిటీని ఏర్పాటుచేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో మంత్రి బిసి.జనార్దన రెడ్డికి చోటు దక్కింది. మంత్రులు బిసిజనార్దనరెడ్డి, డిబివి.స్వామి, అనిత, నాదెండ్ల, సత్యకుమార్‌లు సభ్యులుగా ఉన్నారు. ఇటీవల ప్రభుత్వానికి రాజీవ్‌రంజన్‌మిశ్రా కమిషన్ ఎస్‌సి వర్గీరణపై నివేదిక సమర్పించిన విషయం విదితమే.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి బిసి.జనార్దనరెడ్డి దంపతులు

నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌలికసదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్దన్‌రెడ్డి, బిసి.ఇందిరమ్మ దంపతులు, కుమార్తె బిసి.మనోరమ్మలు శుక్రవారం దర్శించారు. మంత్రి దంపతులకు అర్చకులు,ఆలయ అధికారులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులు పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి వేదపండితులు వేదఆశీర్వచనం చేశారు.

దస్తగిరిస్వామికి జగత్‌విఖ్యాతరెడ్డి ప్రత్యేక పూజలు

చాగలమర్రి, మార్చి 14, ప్రభాతవార్త

మండలంలోని పెద్దవంగలిఇ గ్రామంలో జరుగుతున్న హజరత్ దస్తగిరిస్వామి ఉరుసు సందర్భంగా ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ యువనేత భూమాజగత్‌విఖ్యాతరెడ్డి శుక్రవారం ఫతేహాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విఖ్యాతరెడ్డికి పెద్దవంగలి గ్రామంలో తెలుగుదేశంపార్టీనాయకులు ఓబయ్య ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. దర్గావద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లి స్వామికి ఫతేహాలు నిర్వహించారు. ఆయన వెంటన తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వీధిరోడ్లపై మురికినీరు

– పట్టించుకోని పంచాయతీబోర్డు అధికారులు

చాగలమర్రి, మార్చి 14, ప్రభాతవార్త

మండలకేంద్రమైన చాగలమర్రి గాంధీసెంటర్ నుంచి ప్రధాన వీధి రోడ్డుపై నిరంతరం మురికినీరు ప్రవహిస్తుండటంతో వాహనాలపై వెళ్లేవారు, రోడ్డుపై వెళ్లే పాదచారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. బట్టలు ఉతికిన నీరు, ఇంటిముందు కడిగిన నీరు రోడ్డుపైకి రావడంతో వృద్ధులు క్రిందపడి ప్రమాదానికి గురయ్యే అవకాశముంది. రోడ్డుపైన నీరు పోసే వారిని పంచాయతీ బోర్డు ఇఓ పట్టించుకోకపోవడంతో యాథావిధిగా రోడ్డుపైకి మురికినీరు ప్రవహిస్తున్నది. ఇంటి ముందు మురికినీటిని పోసే వారిని నియంత్రించుటకు నోటీసులు జారీచేసి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని పలువురు కోరుతున్నారు.

పకడ్బందిగా పదవతరగతి పబ్లిక్ పరీక్షలు

కర్నూలు విద్య, మార్చి 14, ప్రభాతవార్తః జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పకడ్బందిగా ఈనెల 17 నుండి 31 వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా విదా్యశాఖాధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 517 పాఠశాలల నుండి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పరీక్షల నిర్వహణకు 172 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో జిల్లా వ్యాప్తంగా 40,776 మంది విద్యార్థులు హాజరుకానన్నారు. ఇందులో 31,410 రెగ్యులర్, ప్రైవేట్ వారు 7,038 మంది, అలాగే ఓపెన్ టెన్త్ 2,328 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు సెక్షన్ 163, బిఎన్ఎస్ఎస్ అమలు చేయనున్నారన్నారు. ఇప్పటికే 172 చీఫ్ సూపరింటెండెంట్‌లు, 172 డిపార్టుమెంటల్ అధికారులు, 1840 మంది ఇన్విజిలెటర్లు, 7 ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలు, 12 మంది రూట్ అధికారులు, మరో 12 మంది అదనపు రూట్ అధికారులు, 11 మంది సీ సెంటర్ కస్టోడియన్‌ల నియామకం పూర్తియింది. పరీక్షల కేంద్రాల సమీపంలో అన్నిజిరాక్స్ సెంటర్లు మూసివేసేందుకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. 8 సమస్యాత్మక కేంద్రాలు ఉన్నాయన్నారు. 6 కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసి ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని దాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఏ చిన్న సంఘటన జరిగినా సస్పెన్షన్ వేటు తప్పదన్నారు. పోలీస్‌స్టేషన్ గట్టి బందోస్తు మధ్య ప్రశ్నపత్రాలు తరలించామన్నారు. పరీక్షల సందర్భంగా ప్రతిరోజు ఉదయం టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

సమైక్యతకు అద్దం పట్టే హోళీ పండుగ సంతోషంగా జరుపుకోవాలి

– జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్

నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి

సమైకత్యకు అద్దం పట్టే హోళీ పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ సూచించారు. ఇందులో భాగంగా శుక్రవారం నెరవాడ వద్దఉన్న ఆర్ఆర్ పరివార్ డాబా నందు ప్రవీణ్‌కుమార్, సుధీర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, వారి బృందం ఏర్పాటుచేసిన హోళీ కార్యక్రమంలో ఎన్ఎండి.ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ అందరు ఐకమత్యంగా జరుపుకునే హోళీ పండుగ మన జీవితాల్లో కొత్తరంగులు నింపాలన్నారు. హోళీ పండుగను మన ఆరోగ్యం కోసం నిర్వహించుకోవాలని, రసాయనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దన్నారు. కులమతాలకు అతీతంగా జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందన్నారు. అన్నివర్గాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఫిరోజ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువత, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్‌ఘాతంతో మృతిచెందిన కామేశ్వర్‌రావుకు మాజీ ఎమ్మెల్యే అర్థర్ నివాళి

పాములపాడు (రూరల్), మార్చి 14, ప్రభాతవార్తః

పాములపాడు మండలం కృష్ణానగర్ గ్రామానికి చెందిన కామేశ్వర్‌రావు విద్యుత్‌ఘాతంతో గురువారం మృతిచెందాడు. ఈయన భౌతికకాయానికి నందికోట్కూరు మాజీ ఎమ్మెల్యే తొగురు అర్థర్ పూలమాలవేసి నివాళి అర్పించారు. కామేశ్వర్‌రావు విద్యుత్‌ఘాతంతో మరణించడం బాధకరమైన విషయమన్నారు. కామేశ్వర్‌రావు గ్రామంలో అందరితో మంచిగా జీవనం సాగించారన్నారు. మంచి వ్యక్తిగా అందరికి సహాయ సహకారాలు అందించిన వ్యక్తి అన్నారు. కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తపరిచారు. కుటుంబానికి తనవంతుగా అండగా ఉంటానని తెలిపారు. అదేవిధంగా మండల నాయకులు ముడియా వెంకటరమణారెడ్డి, రామసుబ్బయ్య, రామలింగారెడ్డి, ఎంపిటిసి బషిర్, రాజన్న, సుబ్బారెడ్డి, షేక్షావలి, తిరుపతయ్య, చాంద్‌బాష తదితరులు కామేశ్వర్‌రావు మృతికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

హోళీ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్టబందోబస్తు

నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి

హోళీపండుగను పురస్కరించుకుని జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లతో పాటు నంద్యాల పట్టణంలో బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం పోలీసు ఉన్నతాధికారులు కమాండ్ కంట్రోలు ద్వారా పర్యవేక్షించారు. డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నంద్యాల జిల్లాపరిధిలో అడిషనల్ ఎస్‌పి ఎన్.యుగందర్‌బాబు, నంద్యాల సబ్‌డివిజన్ ఎఎస్‌పి మందజావళి ఆల్పోన్‌లు సిసి కెమెరాల ద్వారా బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలందరికీ హోళీ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతియుత వాతావరణంలో రసాయన రంగులకు దూరంగా సహజసిద్ధమైన ఆరోగ్యానికి హానీ చేయని రంగులను వాడాలని సూచించారు. అలాగే నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటుచేశారు.

జిల్లా ఇంచార్జి అధికారిని మర్యాదపూర్వకంగ కలిసిన కలెక్టరు, జెసి

నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి

నంద్యాల పట్టణంలోని రోడ్డుభవనాల శాఖ అతిథిగృహంలో శుక్రవారం సర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర జిల్లా ఇంచార్జి ఐఏఎస్ అధికారి డా.జె.శ్రీనివాస్‌ను జిల్లా కలెక్టరు రాజకుమారిగణియా, జాయింటుకలెక్టరు విష్ణుచరణ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కనికదిన్నే వద్ద రూ.11 కోట్లతో టమోటా ప్రాసెసింగ్ యూనిట్

పత్తికొండ,మార్చి 14,ప్రభాతవార్త:

మండల పరిధిలోని దూదేకొండ రెవెన్యూ గ్రామం కోతిరాళ్ళ గ్రామ పంచాయితీ మజరా కనికేదిన్నె గ్రామం వద్ద రూ.11 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి వర్యులుటీజీ భరత్, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ భూమి పూజ చేశారు. శుక్రవరం జరిగిన ఈ కార్యక్రమంలో కర్నూలు ఎం.పి. బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష, ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి సీఈవో డా.గెద్దం శేఖర్‌బాబు, పిఓ ఉమాదేవి, ఆర్డీఓ భరత్‌నాయక్, తహసిల్దార్ రమేష్, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ బొజ్జమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు,రాష్ట్ర శాలివాహాక చైర్మన్ తుగ్గలి నాగేంద్రం, నాయకులు చందోలు ఆదినారాయణ,ప్రకాష్,రమేష్, ఉద్యాన శాఖ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

18న స్వాతినక్షత్ర వేడుకలు

బనగానపల్లె, మార్చి14, ప్రభాతవార్త:

బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ మీద వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచు లక్ష్మిసమేత పావన నరసింహస్వామి దేవస్థానం నందు ఈనెల 18వ తేదిన స్వాతినక్షత్ర వేడుకలు మంగళవారం జరుగుతాయని దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపకులు, నిర్మాణ కర్త, ధర్మకర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. స్వాతి రోజు ఉదయం నుండి తులసిదళాలతో అర్చనలు, అభిషేకాలు మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించబడునన్నారు.

ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డిని కలిసి భారత్ గ్యాస్ ఫిల్లింగ్ వర్కర్స్ నాయకులు

కల్లూరు, మార్చి 14, ప్రభాతవార్తః

కర్నూలు టౌన్ మాధవినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, ఉమ్మడి జిల్లా టిడిపి సీనియరు నాయకులు, నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన లక్ష్మిపురం వద్ద ఉన్న తెలుగునాడు భారత్ గ్యాస్ (ఎల్‌పిజి) ఫిల్లింగ్‌వర్కర్స్ యూనియన్ నాయకులు. ఈసందర్భంగా ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆశోక్‌కుమార్, అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు దివాకర్, ప్రధాన కార్యదర్శి మహేష్, భారత్ గ్యాస్ ఫిల్లింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అహోబిలంలో వైభవంగా రథోత్సవం

– హాజరయిన అశేష జనవాహిని

ఆళ్లగడ్డ, మార్చి 14, ప్రభాతవార్తః

ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో శ్రీ ప్రహ్లాదవరదస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల రథోత్సవం వైభవంగా జరిగింది ఉత్సవమూర్తులైన ప్రహ్లాదవరదస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాంప్రదాయ ప్రకారం ఊరేగింపుగా వచ్చి మామిడితోరణాలు, పూలమాలలతో అలంకరించిన రథమండపంలో స్వామివారిని అమ్మవార్లను ఆశీనులను చేశారు. అహోబిలం 46వ పీఠాధిపతి మొదటగా రథంలో ఆశీసునులైన స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మొదటి పూజ అనంతరం వేలాది మంది భక్తుల గోవిందనామ స్మరణల మద్య రథోత్సవం ఆలయ మాడ వీధుల గుండా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు కళ్యాణం జరిగిన రోజున దర్శించుకోలేని భక్తుల కోసం లోకసంక్షేమం కోసం రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరథోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. డిఎస్పీ ప్రమోద్‌కుమార్ ఆద్వర్యంలో రూరల్ సిఐ మురళీధర్‌రెడ్డిలతో పాటు పోలీస్ సబ్ డివిజన్‌పరిధిలోని పోలీస్ సిబ్బంది రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

రథోత్సవానికి హాజరయిన టిడిపి యువనాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డిః దిగువ అహోబిలంలో శుక్రవారం జరిగిన రథోత్సవ కార్యక్రమానికి

ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ సోదరుడు ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన పూజలో పాల్గొని రథోత్సవంలో రథాన్ని లాగారు.

రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల నానిః దిగువ అహోబిలంలో జరిగిన రథోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొన్నారు. శ్రీప్రహ్లాద వరదస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. రథాన్ని ముందుకు లాగి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.

వేలాది మందికి మజ్జిగ, వడపప్పు, పానకం పంపిణీః దిగువ అహోబిలంలో శ్రీరంగరావు గోష్ఠి సభ్యుల సహకారంతో బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన వేలాది భక్తులకు మజ్జిగ, పానకం, వడపప్పును రథోత్సవం చుట్టు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎల ట్రికల్ ఏడిఈ రవికాంత్ చౌదరి సిబ్బంది పాల్గొన్నారు. ఈబ్రహోత్సవ కార్యక్రమాల